24 . 11. 2025

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 175 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## సుప్రీంకోర్టుకు కొత్త సీజే...

*జస్టిస్ సూర్యకాంత్ గతంలో ఇచ్చిన కీలక తీర్పులు ఇవిగో!*

- భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్
- సోమవారం బాధ్యతలు స్వీకరించనున్న నూతన సీజేఐ
- 2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగింపు
- ఆర్టికల్ 370, పెగాసస్, దేశద్రోహం వంటి సంచలన కేసుల్లో భాగస్వామ్యం
- హరియాణాలోని సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి సుప్రీంకోర్టు శిఖరాగ్రానికి

# ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు



- పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు
- హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య
- తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన





**పుట్టపర్తి, వెలుతురు నవంబర్ 23:**

'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు. పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



డిప్యూటీ సీఎం శ్రీ భట్టీ విక్రమార్క దంపతులు, ఈ నెల 26 జరగనున్న తమ కుమారుడు సూర్య ఎంగేజ్మెంట్ కి ఆహ్వానించారు.

**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 23:**

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించి నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 23:**

భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమ్మిట్‌కు ప్రపంచ వ్యాప్తంగా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని స్పష్టంగా చెప్పారు. ప్రజా



TELANGANA RISING
GLOBAL SUMMIT
DECEMBER 8-9, 2025

ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సమ్మిట్ కోసం మీర్‌ఖాన్‌పేట్‌లో జరుగుతున్న ఏర్పాట్లను ముఖ్యమంత్రి గారు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే

## బంగాళాఖాతంలో 'సెన్యార్'... ముంచుకొస్తున్న తుపాను ముప్పు

బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

రాగల కొన్ని రోజుల్లో తుపానుగా మారే అవకాశం

అండమాన్ నికోబార్ దీవులకు భారీ వర్ష సూచన

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక

తుపాను గమనంపై ప్రస్తుతానికి వీడని అనిశ్చితి



## క్రీడలలో ప్రపంచమే మీ దిక్కుకు చూసే విధంగా

# ప్రతిభను చాటండి

- క్రీడలకు రాష్ట్ర బడ్జెట్లో వేయి కోట్లను పెట్టనున్నాం
- కాకతీయ యూనివర్సిటీ లో 11వ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్స్ 2025-26 పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి.

**హన్మకొండ వెలుతురు నవంబర్ 23:**

క్రీడలలో ప్రపంచమే మీ దిక్కు చూసే విధంగా క్రీడాకారులు ప్రతిభను చాటాలని తెలంగాణ రాష్ట్ర యువజన, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో 11వ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్స్ 2025-26 పోటీల ముగింపు కార్యక్రమం, విజేతలకు బహుమతులను ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ

# మహిళాభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యం

- మహిళా విద్యావంతురాలైతే ఆ కుటుంబంతో పాటు సమాజానికి మేలు జరుగుతుంది
- పొదుపుతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి
- అనవసర ఖర్చులు చేయకుండ విజ్ఞతతో ఆలోచించాలి
- ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
- సమాజంలో మహిళల పాత్ర కీలకం - సామాజిక రుగ్మతలపై గళం విప్పాలి
- సామాజికరుగ్మతలపై ప్రజల్లో చైతన్యం తెచ్చే దిశగా ప్రత్యేక కార్యచరణ
- త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు
- ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జూపల్లి

**వనపర్తి జిల్లా, వెలుతురు నవంబర్ 23:**

కుటుంబంలో ఒక మహిళ విద్యావంతురాలైతే, అది ఆ కుటుంబానికి మాత్రమే కాకుండా, సమాజానికికూడా



మేలు చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని వీపనగండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలాకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు వీపనగండ్ల మండలకేంద్రంలో చీరలు, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను మంత్రి జూపల్లి కృష్ణారావు పంపిణీ చేశారు. భారీ ఎత్తున హాజరైన మహిళలను ఉద్దేశించి మంత్రి జూపల్లి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. సామాజిక రుగ్మతలు, శారీరక, మానసిక ఆరోగ్యంపై నిర్లక్ష్యం -అవగాహన లేమి, ఆహారపు అలవాట్లు ,అనారోగ్యం- కార్పోరేట్ హాస్పిటల్స్ లో ఖరీదైన



చరిత్ర సృష్టించిన

# భారత మహిళలు..

## తొలి అంధుల టీ20 ప్రపంచకప్ కైవసం

- ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం
- కొలంబో వేదికగా జరిగిన తుది పోరు



**కొలంబో వెలుతురు నవంబర్ 23:**

భారత మహిళల అంధుల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. మొట్టమొదటిసారిగా నిర్వహించిన మహిళల అంధుల టీ20 ప్రపంచకప్‌ను కైవసం

## మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి

- పుట్టపర్తిలో ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు
- వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- సత్యసాయి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, తాగునీటి సేవలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారికంగా వేడుకల నిర్వహణ




**పుట్టపర్తి, వెలుతురు నవంబర్ 23:**

శ్రీ సత్యసాయి బాబా మానవ రూపంలో అవతరించిన దైవమని, ఆయన తన సామాజిక సేవ, ఆధ్యాత్మిక భావనలు, అహింసా మార్గంతో కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. "అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయి.. ఎల్లప్పుడూ సాయపడు, ఎవరినీ నొప్పించకు" అనే బాబా బోధనలు విశ్వవ్యాప్తమని ఆయన అన్నారు. ఆదివారం పుట్టపర్తిలో జరిగిన సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొని

## చంద్రబాబు పాలనలో

# రైతులు తీవ్ర సంక్షోభం

- సీఎం చంద్రబాబుపై ఘాటు విమర్శలు చేసిన జగన్
- పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ
- దుబారా ఖర్చులకు కోట్లు కేటాయిస్తూ రైతులను విస్మరించారని ఆరోపణ
- ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటివి నిర్వీర్యం చేశారని ధ్వజం
- ప్రభుత్వ వైఫల్యాలపై రైతులు కాలర్ పట్టుకునే రోజు వస్తుందని హెచ్చరిక

**అమరావతి, వెలుతురు నవంబర్ 23:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, వారి



## చరిత్ర సృష్టించిన భారత మహిళలు..

చేసుకుని సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కొలంబో వేదికగా జరిగిన ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. టోర్నమెంట్ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా టైటిల్‌ను ముద్దాడింది. ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు నేపాల్ బ్యాటర్లు తడబడ్డారు. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి నేపాల్ జట్టు 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం 115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు, కేవలం 12.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఖులా షరీర్ 27 బంతుల్లో 4 ఫోర్లతో అజేయంగా 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. నవంబర్ 11న ఢిల్లీలో ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్, నేపాల్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, శ్రీలంక, అమెరికా జట్లు పాల్గొన్నాయి. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 9 వికెట్ల తేడాతో గెలిచి భారత్ ఫైనల్‌కు చేరింది. ఈ చారిత్రక విజయం దేశంలో అంధుల క్రికెట్‌కు మరింత గుర్తింపు, ప్రోత్సాహం లభించడానికి మార్గం సుగమం చేస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించి నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. వివిధ దేశాల నుంచి అంబాసిడర్లు, ఉన్నతస్థాయి ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉందని, సమ్మిట్‌లో పాల్గొనే ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తరాదని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సమ్మిట్ కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. పాసులు లేకుండా, సమ్మిట్‌తో సంబంధం లేని వ్యక్తులు ఎవరూ ప్రాంగణంలోకి రావడానికి వీలులేదని స్పష్టంగా చెప్పారు. శాఖల వారిగా నిర్దేశించిన అధికారులకు ప్రవేశం ఉండాలని, పార్కింగ్‌కు, బందోబస్తులో పాల్గొనే పోలీసులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పనులను కూడా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఉన్నారు.

## మహిళాభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యం

వైద్యం, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాల,మెరుగైన విద్యా బోధన ఉన్నప్పటికీ కార్పోరేట్ విద్య వైపు మొగ్గు చూపడం, పెండ్లిళ్లు,పేరంటాలు,ఇతర వేడుకలు, హంగులు, అర్భాటాల పేరుతో స్థోమతకు మించి లక్షల్లో ఖర్చులు చేసి అప్పుల పాలు కావడం ఇలా సామాజిక అనుకరణతో ఇళ్లుగుల్ల చేసుకుంటున్నారని దిశానిర్దేశం చేశారు. యవతలో పెడ ధోరణులు, చెడు అలవాట్లకు బానిసలు కావడంతో పాటు అనేక సామాజిక రుగ్మతలు నేటికి కొనసాగటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిపై ప్రభాతభేరీ మోగించాల్సిన సమయం ఆసన్నమైందని ఉద్బోదించారు. సామాజిక రుగ్మతలను రూపుమాపి, ప్రజల్లో పరివర్తన తీసుకువచ్చేదిశగా ప్రభుత్వం ప్రభాతభేరి పేరుతో చేపట్టిన కార్యక్రమానికి కవులు, కళాకారులు, రచయితల నుంచి అపూర్వ స్పందన వచ్చిందని, త్వరలోనే ప్రజల్లో చైతన్యం కలిగించేలా రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యచరణను అమలు చేయబోతున్నామని వివరించారు. ప్రతి రోజూ మహిళలు ఏదో ఒక సమస్య ఎదుర్కొంటూనే ఉన్నారని అన్నారు. సమాజంలో ఓ విప్లవాత్మకమైన మార్పు రావాలని, కచ్చితంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని జీవితంలో అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాయితీ రుణాలు, వ్యాపారాలు చేసుకునేందుకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, సోలార్ పవర్, మహిళా క్యాంటీన్ వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం భాగస్వాములను చేస్తుందన్నారు. పొదుపుతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అనవసర ఖర్చులు చేయకుండ విజ్ఞతతో ఆలోచించాలని, ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, సమాజంలో మహిళల పాత్ర కీలకమని, సామాజిక రుగ్మతలపై గళం విప్పాలని వారిలో చైతన్య స్ఫూర్తిని రగిలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ, వీపనగండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మహిళా సమాఖ్య మండల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో గతంలో కంటే తగ్గిన బీసీ రిజర్వేషన్లు

**- బీసీలు సర్పంచ్ లు కాకుండా అగ్రకుల రాజకీయ నాయకుల కుట్ర**

**- బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 23:** సర్పంచ్ ఎన్నికల్లో తీసుకొచ్చిన జీవో 46 వల్ల గతంలో కంటే బీసీలకు సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్లు తగ్గాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పద్ధతి ప్రకారం కుట్రతోనే బీసీలకు రిజర్వేషన్లు తగ్గించారని అన్నారు.గతంలో బీసీకి రిజర్వ్ అయిన సర్పంచులు కూడా ఇప్పుడు జనరల్ గా లేదా ఎస్సి కో మరియు ఎస్టీకి రిజర్వ్ అయ్యాయని అన్నారు. కావాలనే అందరూ అగ్రకుల రాజకీయ నాయకులు బీసీలు సర్పంచులు కాకుండా ఒక ఎత్తుగడతోనే జీవో నెంబర్ 46 తీసుకొచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇలా నమ్మించి గొంతు కోస్తుందని అనుకోలేదనారు.రేవంత్ రెడ్డి,కిషన్ రెడ్డిలకు బీసీల ఉసురు తగులుతుంది.

## సుప్రీంకోర్టుకు కొత్త సీజే..

(మొదటి పేజీ తరువాయి..)

భారత న్యాయవ్యవస్థలో ఒక నూతన అధ్యాయానికి తెరలేవనుంది. సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, ఆయన స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియామకానికి సంబంధించిన ప్రక్రియ అక్టోబర్ 30న పూర్తయింది. ఆయన ఈ పదవిలో 2027 ఫిబ్రవరి 9 వరకు, అంటే సుమారు 15 నెలల పాటు కొనసాగుతారు. తన కెరీర్‌లో అనేక చరిత్రాత్మక, సంచలనాత్మక తీర్పులలో భాగస్వామి అయిన జస్టిస్ సూర్యకాంత్ నియామకంపై న్యాయవర్గాల్లో ఆసక్తి నెలకొంది.

సాధారణ కుటుంబం నుంచి అత్యున్నత స్థాయికి..!

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని హిసార్ జిల్లాకు చెందిన ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. తన న్యాయవాద వృత్తిని హిసార్ జిల్లా కోర్టులోనే ప్రారంభించి, ఆ తర్వాత పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అక్కడి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రాజ్యాంగపరమైన అంశాలు, పౌర స్వేచ్ఛ, ఎన్నికల సంస్కరణలు, లింగ సమానత్వం వంటి అనేక కీలక కేసుల విచారణలో ఆయన తనదైన ముద్ర వేశారు.

జస్టిస్ సూర్యకాంత్ కీలక తీర్పులు

జస్టిస్ సూర్యకాంత్ తన కెరీర్‌లో దేశ గమనాన్ని ప్రభావితం చేసిన పలు రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా ఉన్నారు. ఆయన భాగస్వామి అయిన కొన్ని ముఖ్యమైన తీర్పులు ఇక్కడ ఉన్నాయి:

ఆర్టికల్ 370 రద్దు: జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించిన చరిత్రాత్మక ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ సభ్యుడిగా ఉన్నారు. ఇది ఆధునిక భారత న్యాయ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన తీర్పులలో ఒకటిగా నిలిచిపోయింది.

దేశద్రోహం చట్టం (సెక్షన్ 124A): వలసపాలకుల కాలం నాటి దేశద్రోహం చట్టం వినియోగాన్ని నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల బెంచ్‌లో ఆయన కూడా ఉన్నారు. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃసమీక్షించే వరకు కొత్త ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయవద్దని ఆ తీర్పు ఆదేశించింది. ఇది భావప్రకటనా స్వేచ్ఛకు దక్కిన గొప్ప విజయంగా పరిగణించబడింది.

పెగాసస్ స్పైవేర్ కేసు: పెగాసస్ స్పైవేర్ ద్వారా నిఘా ఆరోపణలపై విచారణ జరిపిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ పాలుపంచుకున్నారు. ఈ కేసులో సైబర్ నిపుణులతో ఒక కమిటీని నియమించిన కోర్టు.. "జాతీయ భద్రత పేరు చెప్పి ప్రభుత్వానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వలేం" అని స్పష్టం చేసింది.

ఎన్నికల పారదర్శకత: బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా 65 లక్షల మంది ఓటర్లను తొలగించిన వివరాలను బయటపెట్టాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. ఇది ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేసింది.

లింగ సమానత్వం: అన్యాయంగా పదవి నుంచి తొలగించబడిన ఒక మహిళా సర్పంచ్‌ను తిరిగి నియమించాలని తీర్పునివ్వడంతో పాటు, సుప్రీంకోర్టు సహా దేశంలోని అన్ని బార్ అసోసియేషన్లలో మహిళలకు మూడింట ఒక వంతు సీట్లు రిజర్వ్ చేయాలని ఆదేశించారు.

పీఎం భద్రతా లోపం: 2022లో పంజాబ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా జరిగిన భద్రతా లోపంపై విచారణకు జస్టిస్ ఇందు మల్హోత్రా నేతృత్వంలో కమిటీని నియమించిన ధర్మాసనంలో ఆయన భాగస్వామి.

వన్ ర్యాంక్-వన్ పెన్షన్ (ఓఆర్ఓపీ): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఓఆర్ఓపీ పథకం రాజ్యాంగబద్ధమేనని ధ్రువీకరించిన బెంచ్‌లో ఆయన కూడా ఉన్నారు.

ఈ నేపథ్యంలో, ఆయన పదవీకాలంలో భారత న్యాయవ్యవస్థలో మరిన్ని కీలక సంస్కరణలు, చరిత్రాత్మక తీర్పులు వెలువడతాయని నిపుణులు ఆశిస్తున్నారు.

## మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి

ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ఒక గొప్ప సంకల్పంతో 1926 నవంబర్ 23న సత్యసాయి బాబా ఈ పుణ్యభూమిలో అవతరించారు. తన 86 ఏళ్ల జీవితాన్ని ఇక్కడే గడిపి, భగవాన్ సాయి తత్వాన్ని ప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని పంచి, సరైన మార్గాన్ని చూపించారు" అని స్మరించుకున్నారు. కేవలం 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవిక ఆలోచనలున్న వ్యక్తిగా బాబా ఉండేవారని తెలిపారు. 14 ఏళ్ల వయసులో, 1940 మే 23న, తన అసలు పేరు సత్యనారాయణ రాజును త్యజించి, తనను తాను 'సత్యసాయి'గా ప్రకటించుకున్నారని వివరించారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారని, కానీ సత్యసాయి ఈ పవిత్ర భూమిని ఎంచుకున్నారని అన్నారు. చిత్రావతి నది ఒడ్డున ఉన్న పుట్టపర్తిని ఆధ్యాత్మిక, దైవిక కేంద్రంగా మార్చారని చంద్రబాబు ప్రశంసించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలతో సత్యసాయి బాబా ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 1960లో సత్యసాయి సంస్థల స్థాపనతో ఆయన సేవలు విస్తృత రూపాన్ని సంతరించుకున్నాయని గుర్తుచేశారు. విశ్వశాంతి, విశ్వమానవ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని బాబా ఆకాంక్షించారని, అందుకే దేశవిదేశాల నుంచి ఎందరో సంపన్నులు, ప్రముఖులు స్వచ్ఛందంగా పుట్టపర్తికి వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారని తెలిపారు. ఎక్కడా దొరకని ప్రశాంతతను వారు ఇక్కడ పొందారని చెప్పారు. సత్యసాయి బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి ఈ ప్రదేశమంతా నిండి ఉందని చంద్రబాబు అన్నారు. ప్రశాంతి నిలయాన్ని ఒక 'ఎనర్జీ సెంటర్' (శక్తి కేంద్రం)గా అభివర్ణించారు. సరిగ్గా 75 ఏళ్ల క్రితం ఇదే రోజున నిర్మించిన ప్రశాంతి నిలయం, ఆధ్యాత్మిక వేడుకలకు వేదికగా, భక్తుల కష్టనష్టాలకు పరిష్కార వేదికగా నిలిచిందని కొనియాడారు. 'మానవ సేవే మాధవ సేవ' అని విశ్వసించిన బాబా, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా తన సేవలను మరింత విస్తరించారని తెలిపారు. వైద్యం, విద్య, తాగునీరు, మానసిక సంతృప్తి వరకు ప్రతీదాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చారని అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలను వివరిస్తూ... 102 సత్యసాయి పాఠశాలల్లో 60,000 మంది విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారని, ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల ద్వారా ప్రతిరోజూ 3,000 మందికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని 1,600 గ్రామాల్లో రూ. 550 కోట్ల వ్యయంతో 30 లక్షల మందికి పైగా ప్రజల దాహార్తిని తీర్చారని, చెన్నై తాగునీటి ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ. 250 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. నేడు సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2,000 కేంద్రాలతో విస్తరించిందని, సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ప్రపంచవ్యాప్తంగా 10 జోన్లలో సాయి తత్వాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సత్యసాయి సంస్థల్లో 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉండటం గర్వకారణమని అన్నారు. సత్యసాయి సేవలను ప్రపంచానికి చాటిచెప్పేందుకే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా అధికారికంగా శత జయంతి వేడుకలను నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

## క్రీడలలో ప్రపంచమే మీ దిక్కుకు చూసే విధంగా ప్రతిభను చాటండి

కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుండి 23 తేదీల్లో మహిళలు, పురుషుల జూనియర్, సీనియర్ స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేల సమక్షంలో పలువురు వెయిట్ లిఫ్టర్లు వివిధ కేటగిరీలలో వెయిట్ లిఫ్ట్ చేశారు. ప్రతిభ చాటిన క్రీడాకారులకు పతకాలను అందజేశారు మంత్రి. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా ఈ జిల్లాకు రావడం ఇది రెండో సారి అని అన్నారు. రాష్ట్రంలోనే నాలుగవ స్పోర్ట్స్ స్కూల్ ను జిల్లాకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. క్రీడల్లో ప్రోత్సాహం ఉండాలని, క్రీడాకారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఇంత పెద్ద స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలను విజయవంతంగా నిర్వహించారని అభినందనలు తెలిపారు. క్రీడలను ఆషామాషీ గా తీసుకోవద్దని, క్రీడలలో మీ ప్రతిభను చూసి ప్రపంచమే మీ దిక్కుకు చూడాలన్నారు. ఇంత పెద్ద స్థాయిలో క్రీడలలో ప్రోత్సాహం ఉందని, తాము ఆడినప్పుడు ప్రోత్సాహమే లేదని, ప్రోత్సాహం ఉంటే ఐదు ఆరుసార్లు దేశ క్రికెట్లో ఆడేవాడినని అన్నారు. బౌలింగ్ లో ప్రపంచస్థాయి క్రికెటర్లు వేసే ఇన్ స్వింగ్, అవుట్ స్వింగ్ చూసి స్ఫూర్తి పొందేవాడినని పేర్కొన్నారు. క్రీడల పట్ల ప్రాధాన్యత గౌరవం ఇవ్వాలని అన్నారు. క్రీడల్లో వరంగల్ జిల్లాకు తద్వారా రాష్ట్రానికి పేరును తీసుకురావాలన్నారు. క్రీడల్లో ఏ క్రీడాకారుడు కూడా వెనకడుగు వేయొద్దన్నారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొంటుంటే సెవెంత్ సెన్స్ ఎయిత్ సెన్స్ కూడా పనిచేయాలని, అప్పుడే విజయం సాధిస్తారని తెలిపారు. క్రీడాకారుల చెమట గ్రౌండ్ కు టచ్ కావాలని అన్నారు. క్రీడాకారులు గ్రౌండ్ను ఆటను నమ్ముకోవాలని హితవు పలికారు. క్రీడాకారులుగా ఎదగాలనుకుంటే సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. గ్రామస్థాయి నుండి దేశానికి ప్రతిభ కలిగిన క్రీడాకారులను అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. టోక్యో పారాలింపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన ధనుష్ కు రూ. 1.20 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రకటించినట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో పథకాలను సాధించాలని, ధనుష్ కు ఇచ్చిన విధంగానే స్పోర్ట్స్ పాలసీ కింద క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందజేస్తుందన్నారు. క్రీడలకు ప్రాధాన్యత నిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్ను పెట్టబోతున్నట్లు వెల్లడించారు. అంతర్జాతీయ క్రీడలలో ప్రతిభ చాటిన క్రీడాకారిణి చికిత కు శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర క్రీడల శాఖ మంత్రిగా తానే స్వయంగా ఘన స్వాగతం పలికినట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు తమ క్రీడా ప్రతిభను ప్రపంచానికి చాటాలని కోరారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఇతర క్రీడా సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజులు ప్రతిపాదనలు అందజేస్తే మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, వుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శృతి, వరంగల్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెఆర్ దివ్యజ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా, రాష్ట్ర ప్రతినిధులు, వివిధ జిల్లాల క్రీడాకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో 'సెన్యార్'... ముంచుకొస్తున్న తుపాను ముప్పు

బంగాళాఖాతంలో మరో తుపాను ముంచుకొస్తోంది. మలక్కా జలసంధి, దక్షిణ అండమాన్ సముద్రం పరిసరాల్లో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రానున్న 24 గంటల్లో వాయుగుండంగా, ఆ తర్వాత తుపానుగా బలపడనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తుపానుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) సూచించిన 'సెన్యార్' అనే పేరును ఖరారు చేయనున్నారు. అరబిక్ భాషలో 'సెన్యార్' అంటే 'సింహం' అని అర్థం. ఈ నేపథ్యంలో ఏపీ, తమిళనాడు, ఒడిశా, బెంగాల్ వంటి తీర ప్రాంత రాష్ట్రాలు అప్రమత్తమవుతున్నాయి. తుపాను గమనం, దాని ప్రభావంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

దశలవారీగా బలపడనున్న వ్యవస్థ

ప్రస్తుతం సుస్పష్టంగా కొనసాగుతున్న అల్పపీడన ప్రాంతం, పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణిస్తూ నవంబర్ 24 నాటికి దక్షిణ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. వాయుగుండంగా మారిన తర్వాత, కేవలం 48 గంటల వ్యవధిలోనే ఇది మరింత బలపడి తుపానుగా రూపాంతరం చెందుతుందని స్పష్టం చేశారు. తుపాను ఏర్పడే అవకాశాలు గణనీయంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత, ఐఎండీ శనివారం ఒక ప్రత్యేక సందేశాన్ని జారీ చేసింది. ఇలాంటి హెచ్చరికలు జారీ చేయడం వాతావరణ శాఖ ప్రోటోకాల్‌లో ఒక భాగం. వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారుతున్నాయని చెప్పడానికి ఇది ఒక సంకేతం.

అధికార యంత్రాంగం అప్రమత్తం

ఈ వాతావరణ మార్పులను తాము నిశితంగా గమనిస్తున్నామని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. ఈ వ్యవస్థ వాయుగుండంగా మారిన క్షణం నుంచి ప్రతి 6 గంటలకు ఒకసారి, తుపానుగా రూపాంతరం చెందిన తర్వాత ప్రతి 3 గంటలకు ఒకసారి ప్రత్యేక బులెటిన్లను విడుదల చేస్తామని ఆయన వివరించారు. దీనివల్ల ప్రజలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఇవి ప్రాథమిక హెచ్చరికలు మాత్రమేనని, తుపాను తీరం దాటే ప్రదేశం, సమయంపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని అన్నారు.

అండమాన్‌కు భారీ వర్ష సూచన

తుఫాను ప్రభావంతో నవంబర్ 22 నుంచి 27 వరకు అండమాన్, నికోబార్ దీవుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. అల్పపీడన వ్యవస్థ బలపడే కొద్దీ గాలి వేగం మరింత పెరిగే ప్రమాదం ఉందని, అందువల్ల మత్స్యకారులు తక్షణమే సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తిరిగి రావాలని సూచించింది.

గమనంపై వీడని ఉత్కంఠ

ప్రముఖ ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ వెదర్ కూడా ఈ వ్యవస్థ తుపానుగా మారుతుందని అంచనా వేసింది. అయితే, దాని మార్గంపై ఇప్పటికీ అనిశ్చితి నెలకొందని స్కైమెట్ చీఫ్ జి.పి. శర్మ పేర్కొన్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం, ఈ తుపాను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీరాలను వదిలిపెట్టి, పశ్చిమ బెంగాల్ లేదా బంగ్లాదేశ్ వైపు పయనించే అవకాశాలు ఉన్నాయని ఆయన విశ్లేషించారు. అయినప్పటికీ, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుల గమనాన్ని ముందుగా అంచనా వేయడం చాలా కష్టమని, అల్పపీడన వ్యవస్థ మరింత బలపడ్డాకే దాని మార్గంపై ఒక స్పష్టత వస్తుందని తెలిపారు. భారతదేశ ప్రధాన భూభాగంపై దాని ప్రభావం ఏ మేరకు ఉంటుందో చెప్పడానికి మరికొన్ని రోజులు పడుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు అనవసరమైన ఆందోళనకు గురికావొద్దని, అధికారిక ప్రకటనల కోసం వేచి చూడాలని సూచించారు.

## చంద్రబాబు పాలనలో రైతులు తీవ్ర సంక్షోభం

బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రికార్డు స్థాయిలో పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం కనీసం కన్నెత్తి చూడటం లేదని, ఇది చంద్రబాబు దుర్మార్గ పాలనకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తమ పంటలను తామే ట్రాక్టర్లతో దున్నేసుకునే దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జగన్ ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. "చంద్రబాబు గారూ, మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటి మీద చొక్కా కూడా లేకుండా చేసి, ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. రైతుల కష్టాలు, కన్నీళ్లు కనిపించకుండా చేసేందుకే 'రైతన్నా.. మీకోసం' పేరుతో డైవర్షన్ పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు. గత 18 నెలల కాలంలో మీరు రైతుల కోసం ఎక్కడ, ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలి" అని జగన్ నిలదీశారు.

ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందంటూ జగన్ తీవ్రంగా స్పందించారు. "మీరు తిరగడానికి మూడు విమానాలు, ఆరు హెలికాప్టర్లు, మీ విదేశీ పర్యటనలు, రాజకీయ కక్ష సాధింపు కేసుల కోసం లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పు కొట్టే ఎల్లో మీడియాకు కోట్లాది రూపాయలు తగలేస్తున్నారు గానీ, రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రావడం లేదు" అని ఆయన ఆరోపించారు. పది వేల మందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదని, పది మంది కలెక్టర్లకు ఫోన్ చేసి ధరల స్థిరీకరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ఎందుకు ఆదేశించలేకపోయారని ప్రశ్నించారు.

ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తితో పాటు గతంలో కందులు, మినుములు, మిర్చి, పొగాకు, ఉల్లి, మామిడి వంటి పంటల ధరలు దారుణంగా పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని జగన్ విమర్శించారు. "ఈ 18 నెలల్లో 16 సార్లు ప్రకృతి విపత్తులు వస్తే ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? రైతుల పక్షాన మేము పోరాడితే మాపై ఎదురుదాడి చేస్తూ, అన్యాయంగా కేసులు పెడుతున్నారు. మిర్చి, మామిడి రైతుల విషయంలో చేసిన హడావుడి ప్రకటనలు ఆచరణలో ఏమయ్యాయి?" అని ధ్వజమెత్తారు.

తమ ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసాలను ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు. "ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు? ఎన్నికల్లో 'అన్నదాతా సుఖీభవ' కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి, రెండేళ్లకు ఇచ్చింది కేవలం రూ.10 వేలు మాత్రమే.

ఆర్బీకేలు, ఇ-క్రాప్, పొలం వద్దే పంట కొనుగోలు వంటి వ్యవస్థలన్నీ నాశనం చేశారు. రైతులు ఎరువుల కోసం బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించే దుస్థితికి తెచ్చారు" అని జగన్ విమర్శించారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మోసాలను, వంచనను, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, చంద్రబాబు కాలర్‌తో పాటు ఆయన పార్టీ నేతల కాలర్‌ను పట్టుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని జగన్ తీవ్రంగా హెచ్చరించారు.

https://epaper.velthuru.com

జనరల్ వార్తలు

# వెలుతురు

## మత్స్య కారుల అభివృద్ధికి కృషి

- మంత్రి వాకిటి శ్రీహరి
- చేపలు అమ్మే మహిళలతో ఆప్యాయ పలకరింపు



**వరంగల్ వెలుతురు నవంబర్ 23:**
రోడ్డు పై చేపలు విక్రయిస్తున్న మహిళలను ఆప్యాయంగా పలకరించారు రాష్ట్ర క్రీడా, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. వరంగల్ నగరంలో హాఫ్ మారతాన్ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి మార్గమధ్యంలో చేపలు అమ్ముకుంటున్న వారిని చూసి తన కాన్వాయను ఆపి వారి దగ్గరికి వెళ్లి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. చేపల వ్యాపారం ఎలా ఉంది అని, ధర ఎలా పలుకుతుంది? మీకు గిట్టుబాటు అవుతుందా అని ఆరా తీశారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వారికి తెలిపారు. ఒక సాధారణ పౌరుడి లాగా వచ్చి తమను పలకరించి నందుకు చేపలు అమ్మే మహిళలు ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఇది చూసిన అక్కడి ప్రజలు మంత్రిపై ప్రశంసల జల్లు కురిపించారు.

## కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ సొంత నిధులతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 23:**
హిమాయత్ నగర్ డివిజన్లోని గాంధీ కుటీర్ బస్తీలో ప్రజలకు శుభ , అశుభ కార్యక్రమాలకు గాని బస్తీకి సంబంధించిన మెంబర్స్ అందరూ కూడా వినియోగించుకోవడానికి నీటి సౌకర్యం లేకుండా పోయింది. చాలాకాలంగా ఇక్కడి ప్రాంతంలోని బోర్వెల్ పనిచేయడం లేదని, వాటర్ ట్యాంక్ కావాలని బస్తీ ప్రెసిడెంట్ మేడం దిష్టికి తీసుకురావడం జరిగింది . వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసి దానికి కావాల్సిన పవర్ కనెక్షన్, నీరు వినియోగించుకునే విధంగా శుభకార్యాలకు , అశుభ కార్యాలకు ఉపయోగపడే విధంగా కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ సొంత నిధులతో ఒక ట్యాంక్ ను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో బస్తీ ప్రెసిడెంట్ శివ ముదిరాజ్, బస్తీ వాసులు శ్రీనివాస్, ప్రసాద్, జ్ఞానేశ్వర్, రాజు యాదవ్, శివరాజ్, శ్రీనివాస్ యాదవ్, రాము, మరియు కళ, ఐలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**- బస్తీ వాసులకు భోజనాలు..**

బస్తీ నివాసి శివ గత నెల రోజులుగా కార్తీకమాసం సందర్భంగా అమ్మవారి పూజలు పూర్తయిన తర్వాత ఇప్పుడు అమ్మవారికి నైవేద్యాలు ఏర్పాటు చేసి , బస్తీ కమిటీ మెంబర్స్తో బస్తీ వాళ్లందరికీ కూడా ఆదివారం రోజున విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ , మహాలక్ష్మి పాల్గొని బస్తివాసులు అందరితో కలిసి సహపంతి భోజనం చేయడం జరిగింది.

## ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి హనుమంతరావు ఆశీర్వాదం తీసుకున్న మోతే రోహిత్ ముదిరాజ్



**బషీర్ బాగ్ వెలుతురు 23 నవంబర్ :**
మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు ఆశీర్వాదం తీసుకున్న మోతారోహిత్ ముదిరాజ్.కాంగ్రెస్ పార్టీ యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తుందని ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోత రోహిత్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బాగ్ అంబర్ పేట లోని వి హనుమంతరావు నివాసం లో ఆయనను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలను పార్టీ గుర్తించి సమాచిత స్థానం కల్పిస్తుందని,అందులోని భాగంగానే నాకు డిసిసి పదవి ని అప్పజెప్పిందని తెలిపారు. మరింత రెట్టింపు ఉంటుందని , సీనియర్లు యువకులతో మమేకమై పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్ మరియు గడ్డం శ్రీధర్, కొట్టం అనిల్,ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోలు పునూరి కృష్ణ గౌడ్ , ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వజ్రేష్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపిన సుమన్ నాయక్.



**మేడిపల్లి నవంబర్ 23 వెలుతురు:**
మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి అధ్యక్షులుగా నియమితులైన మేడ్చల్ నియోజ కవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ నివాసంలో పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి,మాజీ మేయర్ తోటకుర అజయ్ యాదవ్,బి బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లతో పాటు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్.

# వృద్ధురాలి (వితంతువు) తో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

- లక్ష్మి దేవమ్మతో కొబ్బరికాయ కొట్టించి ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేయించిన మంత్రి
- వితంతువుతో పూజ చేయించవద్దని సూచించిన స్థానికులు - సర్ది చెప్పిన మంత్రి జూపల్లి
- కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లిలో ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన



**కొల్లాపూర్ వెలుతురు నవంబర్ 23:**
కొల్లాపూర్ మండలం మాచినేని పల్లిలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటికి భూమిపూజ చేసేందుకు మంత్రి వెళ్లారు. భర్తను కోల్పోయిన లక్ష్మిదేవమ్మ కుమారుడు రాముడి పేరుతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. అయితే ఆయన భార్య



గర్భిణి కావడంతో పూజ కార్యక్రమాల్లో పాల్గొనలేదు. అయితే లక్ష్మిదేవమ్మను భూమిపూజ చేయాలని మంత్రి జూపల్లి కోరారు. అక్కడ ఉన్న స్థానికులు ఆమె వితంతువు అని మంత్రికి చెప్పారు. దీంతో మంత్రి కలగజేసుకుని ఇలాంటి సాంఘీక దురాచారాలను కొనసాగించడం మంచిది కాదని హితవు పలికారు. అనంతరం లక్ష్మిదేవమ్మతో భూమిపూజ చేయించి, ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..వితంతువులను శుభ కార్యక్రమాల్లో దూరం పెట్టడం సాంఘీక దురాచారమని అన్నారు. భర్తను కోల్పోయి మానసిక వేదనకు గురవుతున్న స్త్రీలను శుభకార్యాలకు దూరంగా పెట్టడం, నోములు వ్రతాలకు బహిష్కరించడం అమానవీయం. వితంతువు పై వివక్ష అనేది ఒక తీవ్రమైన సమస్య. వితంతువులను అపశకునంగా భావించడం, నిందించడం మానుకోవాలి. ఇంకా వాటిని కొనసాగించడం మహిళల పట్ల వివక్షత చూపడమే. ఈ దురాచారాలే స్త్రీల ఆర్థిక, మానసిక పెరుగుదలకు అడ్డంకిగా మారాయి. పురోగమిస్తున్న సమాజంలో ఇలాంటి వివక్ష సరికాదు. ఈ సాంఘీక దురాచారం మన సంస్కృతికి మచ్చ.. ఇలాంటి కళంకాలను ఎంత త్వరగా తొలగిస్తే అంత మంచిదని సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. సమాజాన్ని చైతన్య పర్చడానికి మనమంతా నడుం బిగించాలి. వితంతువులను పూజ, ఇత్యాది శుభ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం మనం సమర్థించాలి. అమానవీయ ఆచారాలను రూపుమాపాలి. భర్తను కోల్పోయిన స్త్రీకి సమాజం నుంచి కనీస మద్దతు లభించకపోగా అనుమానాలు అవాంతరాలు ఎదురవుతున్నాయి. వితంతు సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. వితంతువులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని అవగాహన కల్పిస్తూ వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉంది. వితంతు రక్షణ, భద్రత కోసం అనేక చట్టాలు రూపొందించిన సామాజిక రుగ్మతల కారణంగా చాలా సందర్భాల్లో అవి నిస్తేజమవుతున్నాయి. చట్టాల రూప కల్పన ప్రత్యేక పథకాల అమలుతో పాటు వివక్ష, సాంఘిక దురాచారాలు, మూఢ నమ్మకాల వంటివి దూరం చేసేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. అప్పుడే వితంతువుల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని దిశా నిర్దేశం చేశారు. అలాగే....వారి కుటుంబం ఆర్థికంగా బలహీన పరిస్థితిలో ఉండడం వల్ల, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం బేస్మెంట్ నిర్మాణానికి ముందుగా స్వంతంగా నిధులు సమకూర్చుకునే స్థోమత లేకపోవడంతో, మహిళా సంఘాల ద్వారా రూ. 1,00,000/- రుణం మంజూరు చేయాలని సెర్ప్ అధికారులను ఆదేశించారు.

# గ్రామగ్రామాన పండగలా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- హుస్నాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ లో మహిళలకు ప్రత్యేక యూనిట్లు పెట్టుకోవటానికి అవకాశాలు కల్పిస్తాం
- గౌరవెల్లి ప్రాజెక్ట్ పై సుప్రీం కోర్టు కేసు తొలగింది, హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తాం
- శిల్పారామం లాగ హుస్నాబాద్ అమరవీరుల స్థూపం వద్ద 10 ఎకరాల్లో మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేస్తాం - మంత్రి పొన్నం ప్రభాకర్





**హుస్నాబాద్ వెలుతురు నవంబర్ 23:**
ప్రజా పాలన ప్రభుత్వం కోటి మంది మహిళలకి అందిస్తున్న సారే లు గ్రామగ్రామాన పండగ వాతావరణంలో పంపిణీ జరుగుతుంది. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కోహెడ, చిగురు మామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి భీమదేవరపల్లి,అక్కన్నపేట, హుస్నాబాద్ మండల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో ఆడపడుచులకు బొట్టు పెట్టి ప్రభుత్వం అందిస్తున్న సారే ను సోదరుడి లాగ అందించారు. గతంలో ఇచ్చిన చీరల కన్నా ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరలు చాలా బాగున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉక్కు మహిళా ఇందిరా గాంధీ జయంతి నుండి మహిళలకు మహిళా సంఘాల చేత 18 సంవత్సరాల పైబడిన ప్రతి మహిళకు ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టీ సారే (చీర) అందిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని గౌరవెల్లి ప్రాజెక్ట్ కు సుప్రీం కోర్టు లో ఉన్న కేసు అడ్డంకులు తొలగాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాలువల భూసేకరణకు రైతులు మద్దతు తెలపాలని త్వరలోని కాలువల తవ్వకాలు ప్రారంభించి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ అమరవీరుల స్థూపం వద్ద శిల్పారామం మాదిరి 10 ఎకరాల్లో మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేసి అన్ని రకాల వస్తువులు అమ్ముకోవచ్చన్నారు.మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందనీ .10 సంవత్సరాలుగా గత ప్రభుత్వం లో ఒక్క కొత్త రేషన్ కార్డు రాలేదనీ, దొడ్డు బియ్యం తినే పరిస్థితి లేదనీ విమర్శించారు.ప్రజా పాలన ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ అందిస్తున్నామని ,తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడికి వెళ్లాలన్న ఆర్టీసిల్ మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళలకు మహిళా క్యాంటీన్ లు సోలార్ పవర్ ప్లాంట్, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, అగ్రికల్చర్ , సెరికల్చర్ ,హార్టికల్చర్ లలో ఉపాధి అవకాశాలు కల్పిస్తుందనీ మంత్రి పేర్కొన్నారు. హుస్నాబాద్ లోని ఏడు మండలాలు ఏడు మెడికల్ కాలేజీల ద్వారా దత్తత ఇచ్చి మెడికల్ క్యాంపులు పెడుతున్నామన్నారు. ఎంఎన్ జి,బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ద్వారా కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేస్తామని ,కరీంనగర్ లయన్స్ క్లబ్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించారు. హుస్నాబాద్ ను ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మార్చమని ప్రతి గ్రామగ్రామాన స్టీల్ బ్యాంక్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మహిళలు తమ పిల్లలకు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం చేసిన ఇంటింట సర్వే లో ఉన్నత చదువులు చదివిన కుటుంబాలు మాత్రమే ఉన్నత స్థాయిలో ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో మొదటి దశలో మంజూరు అయిన 3500 ఇందిరమ్మ ఇళ్లు వేగంగా పూర్తవుతున్నాయని త్వరలో మరో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని హామీ ఇచ్చారు.అన్ని మండలాల్లో మండల సమైఖ్య లకు , గ్రామ సమైఖ్య లకు స్థలాలు సేకరించి భవనాల కోసం నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రతి మహిళకు ఒక సోదరుడు లాగ మీ అందరికీ అండగా ఉంటామనీ భవిష్యత్ లో మహిళలు ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిద్దిపేట ,కరీంనగర్, హనుమకొండ కలెక్టర్లు హైమవతి , పమేలా సత్పతి, స్నేహ శబరిష్, అడిషనల్ కలెక్టర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు,ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం జీవో 46ను ఉపసంహరించుకోవాలి - ఆర్. కృష్ణయ్య

- కోర్టు జడ్జిమెంట్ వచ్చే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలి
- ఆర్ కృష్ణయ్య డిమాండ్



**బషీర్‌బాగ్ వెలుతురు 23 నవంబర్ :**
రాష్ట్ర ప్రభుత్వం జీవో 46ను విడుదల చేసి బీసీలను మోసం చేసిందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు , రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు కలిపి 50 శాతం లోపు రిజర్వేషన్లు కొనసాగిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి మార్గదర్శకాలను విడుదల చేయడం దారుణమన్నారు. బీసీలను దగా చేసే జీవో 46ను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో రెండు రోజుల్లో అన్ని సంఘాలతో సమావేశమై పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసిల రిజర్వేషన్లపై ఒక వైపు హైకోర్టులో వాదనలు కొనసాగించడానికి గడువు ఉన్నప్పటికి ఆ దిశగా నిబద్ధతతో చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ముందుగానే చేతులు ఎత్తివేసి జీవోను ఎందుకు విడుదల చేశారని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, అందుకు కట్టుబడి ఉన్నామని, గత రెండేళ్లుగా ప్రభుత్వం ప్రకటిస్తూ బిసిలను మోసం చేస్తూ బిసిలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఈ నెల 20వ తేదీన డెడికేటేడ్ కమిషన్ నివేదిక ఇచ్చిందంటూ, ఆ నివేదిక ఆధారంగా జీవో 46ను విడుదల చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి 42 శాతం రిజర్వేషన్లపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పై ఒత్తిడి చేయాలని సూచించారు. ప్రధాన మంత్రి దృష్టికి సమస్యను తీసుకువెళితే సమస్య పరిష్కారం అయ్యేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికలను వాయిదా వేసి కోర్టులో జడ్జిమెంట్ వచ్చేంతవరకు అగాలని కోరారు. లేని పక్షంలో బిసిల నుంచి తిరుగుబాటు తప్పదని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు

## మాజీ మున్సిపల్ చైర్మన్ కెఎం.పాండు జ్ఞాపకార్థం వారి తనయుడు, బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తన సొంత ఖర్చులతో నిర్మింప చేసిన యువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించారు

**కుత్బుల్లాపూర్ వెలుతురు నవంబర్ 23:**
గాజుల రామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ బి లో మాజీ మున్సిపల్ చైర్మన్ కెఎం.పాండు జ్ఞాపకార్థం వారి తనయుడు, బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తన సొంత ఖర్చులతో నిర్మింప చేసిన యువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ప్రతి కాలనీ, బస్తీల అభివృద్ధే లక్ష్యంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తున్నామని, ప్రజా శ్రేయస్సు, సంక్షేమానికి వేదికగా కమ్యూనిటీ హాల్ నిలవాలన్నారు. గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ప్రతి బస్తీలో కమ్యూనిటీ హాల్ లో నిర్మించామని, రానున్న రోజుల్లో అన్ని బస్తీలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించి అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, ఇమ్రాన్ బేగ్, సుంకరి చందు, రాములు గౌడ్, బోయిని మహేష్, ప్రసాద్, శ్రవణ్, శివ నాయక్, యువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శెట్టి శివ కుమార్, ఉపాధ్యక్షులు రుద్ర దూలప్ప, సభ్యులు తిరుపతి రెడ్డి, అశోక్, నరసింహా, రమేష్ రఘుపతి



రాములు, నర్సింగ్ యాదవ్, చారి, వెంకటేష్, శివకుమార్, శివారెడ్డి, సోమయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ నిర్మించిన పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఉపేంద్ర రవీందర్ రెడ్డి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 23:**

మండలంలోని సిరిపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ప్రజల, రైతుల సౌకర్యార్థం పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి తన సొంత నిధులు 80 వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన వాటర్ ట్యాంకును ఆదివారం రైతులు, గ్రామ ప్రజలతో కలిసి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ప్రారంభించి, రైతులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఈ వాటర్ ట్యాంక్ ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, బాటసారులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, నాయకులు కూనూరు ముత్తయ్య, బండ శ్రీనివాసరెడ్డి, అంబటి యాదిరెడ్డి, దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, పొలపాక క్రిష్ణ, కునూరు రమేష్, లింగస్వామి, అప్పం శ్రీరాములు, మాంద్ర కిష్టయ్య, సంగిశెట్టి సత్యనారాయణ, కట్ట నరసింహారెడ్డి, కూనూరు శివ రాంప్రసాద్, దేవేంద్రమ్మ, బెల్లంకొండ దుర్గమ్మ, మోటే కలమ్మ, రైతులు తదితరులున్నారు.

# ప్రభుత్వానికి కేజీ కేఎస్ సెగ తగిలింది.

**- ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఇక అగ్గి వలె మండుతాం.**

**- నవంబర్ 28న సూర్యాపేటలో గీతన్నల రణభేరి మోగిస్తాం.**




**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 23:**

బావుండ్ల పెల్లి బాలరాజు కేజీ కేఎస్ గత రెండు నెలల నుండి మండల జిల్లా స్థాయిలో కేజీ కేఎస్ మహాసభలు జరుపుతూ క్షేత్రస్థాయిలో ఉన్న గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. ఎక్సైజ్ ఉన్నతాధికారుల సమావేశంలో పెండింగ్ ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ ఇవ్వాలనే నిర్ణయం జరిగింది. ఇది వెంటనే అమలు చేయాలి. 28 న సూర్యాపేటలో గీతన్నల రణభేరికి సిద్ధమవుతున్నాం. 29,30 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలో ఉద్యమ ప్రణాళిక రూపొందిస్తాం. ప్రభుత్వం పరిష్కరిస్తే సరే సరి లేదంటే అసెంబ్లీని ముట్టడించడానికి సిద్ధమవుతాం.

# బీసీలు సర్పంచ్ కాకుండా తీసుకువచ్చిన జీవో 46 ప్రతులను చించి దగ్ధం చేసిన బీసీ జేఏసీ

**- బీసీలు సర్పంచ్ లు కాకుండా అడ్డుకుంటున్న అగ్రకుల రాజకీయ నాయకులు.**

**- బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 23:**

బీసీ రిజర్వేషన్ తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురి కావాల్సి వస్తుందని బిసి జేఏసీ కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 46 ను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జీవో ప్రతులను దగ్ధం చేయాలని బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు నేడు చౌటుప్పల్ లోని బిసి కార్యాలయంలో జీవో నెంబర్ 46 ప్రతులను చించి వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు చీకటి ఒప్పందం వల్లనే ఆగమేగాలతో జీవో నెంబర్ 46 తీసుకువచ్చిందని, తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం రెడ్లను సర్పంచులుగా చేయడానికి కోసం అగ్రకుల నాయకులు కుట్రలు కుతంత్రాలు చేస్తు బీసీలను రాజకీయంగా అణిచివేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీలో బిల్లులు పెట్టి చట్టం చేసే సందర్భంలో మద్దతిచ్చిన రెండు పార్టీలు ఇప్పుడు మాట మార్చి బీసీలకు ద్రోహాన్ని తలపెట్టాయని కేంద్ర మంత్రులు ముఖ్యమంత్రులు లతోపాటు రాష్ట్ర సర్పంచులు కూడా అగ్రకులాలకే కట్ట పెట్టాలని కుట్ర తోనే 42% రిజర్వేషన్లకు ఆమోదం తెలపలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరు గౌరీ శంకర్, చింతల శ్రీనివాస్ యాదవ్ అధిమూల శంకర గూడూరు భాస్కర్ వెంకట్ గౌడ్ మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి జిల్లాలో తపస్ మండల కమిటీల నియామకం

**- తపస్ బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**- జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా**



**చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 23:**

యాదాద్రి జిల్లాలో తపస్ మండల కమిటీల నియామకం. తపస్ బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా పిలుపునిచ్చారు శనివారం నాడు చౌటుప్పల్ డివిజన్లో వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నిక జరిగింది చౌటుప్పల్ మండలం అధ్యక్షులు గా శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా మంచుకొండ అశోక్ గార్లు.. రామన్న పేట్ మండలం అధ్యక్షులుగా గంజి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా జుల నవీన్ గార్లు, వలిగొండ మండలం అధ్యక్షులు గా YVN రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , నారాయణ పురం మండలం అధ్యక్షులు గా మన్నెం నరేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వట్నాల కుమారస్వామి గార్లు ఎన్నిక అయినట్లు జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా, ప్రధాన కార్యదర్శి ఇరుగు యాదగిరి లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, జిల్లా నాయకులు హార్షవర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలి

**- గుడిసెల్లో కాలమెల్లదీస్తున్న అత్యంత నిరుపేదలకు ఇందిరఇండ్లు మంజూరు చేయాలి.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 23:**

గ్రామం మునిపంపుల బోటిమీదగూడెంలో సిపిఎం ఇంటింటి సర్వే గుడిసెల్లో కాలమేల్లాదీస్తున్న నిరుపేదలు అందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి ఇల్లు కట్టుకునే స్తోమత లేనివారికి ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునిపంపుల గ్రామ పరిధిలో ఉన్న బోటిమీద గూడెం లో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి కుటుంబ సర్వే నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని బోటిమీదగూడెంలో సంచార వెనుకబడిన వర్గాల ప్రజలు గత దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోక వెనుకబాటులో ఉంటూ గుడిసెలు వేసుకొని కాలమెల్లదీస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు పాక్షికంగా మంజూరు అయిన ఇంకా కొన్ని కుటుంబాలు గుడిసెల్లోనే కాలం వెళ్లదీస్తున్నాయని. వానకు వణుకుతూ చలికి తడుస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అత్యంత నిరుపేదలు కావడంతో ఇంటి నిర్మాణానికి ముందు చేతి నుండి ఖర్చు పెట్టుకునే ఆర్థిక స్తోమత కూడా లేక అప్పుల పాలు అవుతున్నారన్నారు. ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు రోడ్డు లేక వర్షా కాలంలో కనీసం నడవలేని పరిస్థితిలో ఉందని అనేక మార్లు విన్నవించినా ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు. దశాబ్దాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నా శిలాఫలకం వేశారు తప్ప రోడ్డు మాత్రం వేయలేదని వెంటనే రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. మంచినీటి సౌకర్యం,డ్రైనేజీలు లేక వీధిలైట్లు సక్రమంగా వెలగక, చెరువు పరిసర ప్రాంతం కావడంతో ప్రతినిత్యం పాములతో ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వెంటనే బోటిమీదిగూడెంలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం కృషి చేసి సమస్య పరిష్కారం చూపాలని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి నూతనంగా పెన్షన్లు రాక వృద్ధులు,వికలాంగులు, వితంతువులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం చదవచ్చుపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటీ సభ్యుడు త మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నాయకులు తొలుపునూరి చంద్రశేఖర్,ఉండ్రాతి నరసింహ, బూడిద బిక్షం,గునుగుంట్ల సత్యనారాయణ,మేడి భాషయ్య, శిరీషాల యాదగిరి, జోగుల సాయి కుమార్, పోగుల ఉపేందర్,ఉయ్యాల శ్రీనివాస్, కానుకుంట్ల ఉప్పలయ్య,బూడిద నర్సింహా,ఎండీ ఖలిమోద్దీన్,బూడిద ఆదిత్య, మేకల రవి, మేకల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వదలాలి- గ్రౌండ్ కి చేరాలి

**- యువత ఆత్మహత్యలు చేసుకోకూడదంటే మైదానం ఒక్కటే శరణ్యం**

**- వరంగల్ ట్రైసిటీ హాఫ్ మారథాన్ 2025 లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**










**వరంగల్ వెలుతురు నవంబర్ 23:**

వరంగల్ ట్రైసిటీ ఆఫ్ మారతాన్ 2025 ను ఘనంగా ప్రారంభించారు తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. నగరంలోని కాలోజీ కళాక్షేత్రం గ్రౌండ్లో ఏర్పాటుచేసిన 5కే రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... యువత మత్తు వదలాలి గ్రౌండ్ కు చేరాలి అనే నినాదం స్ఫూర్తితో క్రీడలను కొనసాగించాలన్నారు. మనం సంతోషంగా ఉండాలి ఇతరులను సంతోష పెట్టాలి అంటే అది క్రీడలతోనే సాధ్యమన్నారు. ఇప్పుడున్న యువత ప్రతి చిన్న విషయానికి ఆత్మ న్యూనతా భావం తో ఆత్మ హత్య లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిని అధిగమించాలంటే క్రీడలు ఆడటం ఒక్కటే శరణ్యం అన్నారు. ఆత్మహత్యలను కేవలం మైదానాలు మాత్రమే కాపాడగలవని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం రేవంత్ రెడ్డికి క్రీడల పై ఉన్న శ్రద్ధతో స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చిందన్నారు. గ్రామస్థాయి క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా సీఎం కప్ నిర్వహిస్తున్నామన్నారు. గతంలో గ్రౌండ్స్ కేవలం హైదరాబాదులోనే అభివృద్ధి చేశారని కానీ ఇప్పుడు ప్రతి జిల్లాలో స్టేడియాలను డెవలప్ చేస్తున్నామని మంత్రి తెలిపారు. తెలంగాణ కన్నా చిన్నదైనా సౌత్ కొరియా లాంటి దేశాలు ఒలంపిక్స్ లో అధిక గోల్డ్ మెడల్స్ సాధిస్తున్నాయని, కానీ మన పెద్ద దేశమైన భారత్ స్వర్ణ పథకాలు ఎందుకు సాధించలేకపోతున్నాయో ప్రతి ఒక్క క్రీడాకారుడు ఆలోచించుకోవాలన్నారు. క్రీడల పైనే శ్వాస ధ్యాస ఉంటే తప్పక విజయం సాధిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచాన్ని మరిచిపోయి మీరు క్రీడలపైనే దృష్టి పెడితే ప్రపంచం మొత్తం మీ వైపు చూస్తుందన్నారు. మా చిన్నతనంలో ఆటలు ఆడితే కొట్టేవారని కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా పిల్లలు క్రీడలు ఆడకుంటే కొట్టే పరిస్థితి వచ్చిందని తెలిపారు. మొన్నిమధ్య నే వరంగల్ కు ఒక స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేశామని ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గుర్తు చేశారు. క్రీడాకారుల కోసం ఒక వెబ్సైట్ క్రియేట్ చేశామని మీరు ఆడే ఆటను అందులో అప్లోడ్ చేయవచ్చని మంత్రి తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క క్రీడాకారుడికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితోపాటు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, ఉడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, కమిషనర్ ఆఫ్ పోలీస్ సుప్రీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# శత జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్





**అమీన్ పూర్ వెలుతురు నవంబర్ 23:**


పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం మండలం బిహెచ్ఎల్ సత్యసాయిబాబా దేవాలయాన్ని అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి రూపంలో దేవుడిని చూసిన మహోన్నత గొప్ప వ్యక్తి సత్య సాయి బాబా అని ఆయన అన్నారు. పేద ప్రజల బాగోగుల కోసం నిరంతరం పనిచేసిన మహోన్నత వ్యక్తి సత్య సాయి బాబా అని వారి బాటలో మనందరం ముందుకు నడవాలని ఆయన అన్నారు. ఆయనతోపాటు నాయకులు జ్ఞానేశ్వర్ ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# నాగ చైతన్య NC 24 కొత్త మూవీ టైటిల్ వచ్చేసింది

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 23 :**

యువ సామ్రాట్ నాగచైతన్య హీరోగా, కార్తీక్ దండు తెరకిస్తున్న సినిమా ను అభిమానులు ఎప్పుడప్పుడు అని ఎదురుచూస్తున్న NC 24 సినిమా టైటిల్ ఫస్ట్ లుక్ రిలీజ్ అయింది. నాగచైతన్య పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాకు "వృష కర్మ" అని పవర్ ఫుల్ టైటిల్ నువ్వు ఫిక్స్ చేశారు, అది కూడా సూపర్ స్టార్ మహేష్ బాబు ద్వారా రివిల్ చేశారు . సోషల్ మీడియాలో మహేష్ నాగచైతన్యకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ లుక్ చాలా సాలిడ్ గా ఉందని కొనియాడారు. మీనాక్షి చౌదరి ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్నారు. స్పర్శ శ్రీ వాస్తవ విలన్ గా కీలకపాత్ర పోషిస్తున్నారు. అజనీష్ లోకనాథ్ ఈ సినిమకు సంగీతం అందిస్తున్నారు. బివిఎస్ఎన్ ప్రసాద్ సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



## కాంగ్రెస్ నాయకుడు మొహమ్మద్ అక్రం కుటుంబానికి ఎంపీ సురేష్ షెట్కార్ శుభాకాంక్షలు



**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 23:**
ఫయాజ్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ అక్రం కుటుంబాన్ని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ ఆదివారం సత్కరించారు. గత వారం రోజులు క్రితం జరిగిన అక్రం కుమారుల హాఖిఖా, నూతన గృహ ప్రవేశ విందుకు అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోయిన ఎంపీ సురేష్ షెట్కార్, మాజి ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్‌తో కలిసి అక్రం స్వగృహానికి ప్రత్యేకంగా వెళ్లి శాలువకప్పి శుభాకాంక్షలందించారు. పిల్లలు నిండు నూరేళ్ల ఆయుష్షుతో, సంపూర్ణ ఆరోగ్యంతో ఎదిగి, ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లిదండ్రుల పేరును వెలుగొందించాలని ఎంపీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జహంగీర్ ఖురేషి, రాములు నేత, మోతీరం రాథోడ్, మొహమ్మద్ యూనుస్, ఇనాయత్ పాహిల్వాన్, మాజి వైస్ ఎంపిపి మొహమ్మద్ షాకిర్ అలీ, మొయిజ్ లష్కరి, మొహమ్మద్ అక్బర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వైభవంగా జెబి ప్రవీణ్ జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజి జడ్పీటిసి భాస్కర్...**





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 23:**
తమ జీవితంలో చేసిన పనులే చిరస్థాయిగా నిలిచిపోతాయని, జీవితంలో తమ చేసిన కార్యలే తమ గొప్పతనాన్ని చాటుతాయని న్యాల్కల్ మండల జడ్పీటిసి స్వప్న భాస్కర్ తెలిపారు. ఆదివారం నాడు జెబి రెస్టారెంట్ అధినేత ప్రవీణ్ జన్మదిన వేడుకలు పట్టణంలోని స్థానిక అతిథి ఇన్ రెస్టారెంట్ లో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రవీణ్ కి ఉమ్మడి మెదక్ జిల్లా సహకార మార్కెటింగ్ చైర్మన్, సినీ నిర్మాత మల్కాపురం శివకుమార్, న్యాల్కల్ మండల జడ్పీటిసి భాస్కర్ బృందం పూలమాల శాలువకప్పి ఘనంగా సత్కరిస్తూ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ యువ నాయకులు అక్షయ్ దేశ్పాండే, మొహమ్మద్ హంజ అల్లిపూర్, మాజి సర్పంచులు హన్మి రాజు ధనసిరి, ప్రభు పటేల్, పాత్రికేయులు తయ్యబ్ అలీ, మ్యాతరి తుల్జారం, మహేష్ మొగుడం పల్లి, అబ్దుల్లా సిద్దిఖీ, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మనెన్న పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 23 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ మంగళ పేట్ వాస్తవ్యులు కూచిని శ్రీనివాస్ సరళ దంపతుల కుమారుని తొట్టెల కార్యక్రమం పట్టణంలోని వారాహి బాంక్వెట్ హాల్లో ఆదివారం అట్టహాసంగా జరగగా ఇట్టి కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి, పద్మశాలీలబలగం, బంధుమిత్రులు, స్నేహితులు,పాల్గొని చిరంజీవి శ్రీహాన్స్ ను ఆశీర్వదించారు.

## స్పీకర్ అనర్హత నోటీసులు

**- గడువు కోరిన ఎమ్మెల్యే దానం నాగేందర్**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 23:**
కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తనకు స్పీకర్ పంపిన అనర్హత నోటీసులపై స్పందించేందుకు మరికొంత గడువు కావాలని కోరారు. ఈ మేరకు ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాగేందర్, ఎన్నికల్లో తమ పార్టీ తరఫున గెలిచి, కాంగ్రెస్‌లో చేరారంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ మేరకు స్పీకర్ ఆయనకు నోటీసులు జారీ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి, 2024లో కాంగ్రెస్‌లోకి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. వీరిలో 8 మంది ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, కృష్ణ మోహన్ రెడ్డి, జి. మహిపాల్ రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్, సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెల్లం వెంకటరావుల పిటిషన్లపై స్పీకర్ ఇప్పటికే ఇరుపక్షాల వాదనలు విని తీర్పును రిజర్వ్‌లో పెట్టారు. తాజాగా దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు నవంబర్ 20న స్పీకర్ మూడోసారి నోటీసులు జారీ చేసి, నవంబర్ 23లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. అయితే, కడియం శ్రీహరి తర్వాత ఇప్పుడు దానం నాగేందర్ కూడా గడువు కోరారు. తాము పార్టీ మారలేదని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశామని ఈ ఎమ్మెల్యేలు వాదిస్తున్నారు. కానీ, నాగేందర్ కాంగ్రెస్ టికెట్‌పై సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేసిన విషయాన్ని, తన కుమార్తె కావ్య తరఫున కడియం శ్రీహరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రచారం చేసిన విషయాన్ని బీఆర్ఎస్ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లింది.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి సర్కారు ఏకైక లక్ష్యం

**- మహిళల్లో ఐకమత్యం బలోపేతం చేయడం కోసం ఏకరూప చీరల పంపిణీ...**
**- జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్....**








**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 23:**
ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు అత్యుత్తమ నాణ్యతతో అందించబడుతున్నాయని, ఇవి గత ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరలతో పోల్చరాదని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఎంపీ సురేష్ శెట్కార్, సెట్విన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, సీడీసీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్ తదితరులు పాల్గొన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని గ్రామాల మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎంపీ స్వయంగా ఇందిరా మహిళా శక్తి చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ఔ% మహిళా సాధికారతకు పూర్తి ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత ముందుకు సాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందని వివరించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి సర్కారు లక్ష్యమని ఎంపీ గుర్తుచేశారు. మహిళల్లో ఐకమత్యం బలోపేతం చేయడం కోసం ఏకరూప చీరల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. అలాగే నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయని వివరించారు. ఈ నెల 26వ తేదీలోపు జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చీరల పంపిణీ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీ వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హన్మంతరావు పాటిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షద్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మహాత్మా నగర్...

**శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో ఘనంగా యంత్ర , ప్రాణ ప్రతిష్ట వేడుక..**

**ప్రతిష్ట మహోత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు కిక్కిరిసిన దేవాలయం...**









**తిమ్మాపూర్ వెలుతురు నవంబర్ 23:**
తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ అయ్యప్ప నామస్మరణతో మహాత్మా నగర్ గ్రామము మార్మోగింది. శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజుల నుండి వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని , గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి ల మార్గనిర్దేశం, పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో, హోమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తకంగా నిర్వహించారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్త్రా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం రోజున కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశమునందు సమయం ఉదయం 10.20 నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు , శాంతి పౌష్టిక, యంత్ర వాహనములు, జయాది హోమము, బలి ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పమలను చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాముల తో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. ..వేలాదిగా తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాములు దేవాలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులకు తీర్థ, ప్రసాదాలు , ఆశీస్సులు అందించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు హాజరైన భక్తుల కోసం అలుగునూర్ ఉన్నతి ఫంక్షన్ హాల్ యాజమాన్యం మూడు రోజులుగా దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు.



# దాతృత్వం చాటుకున్న టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

## గ్రామాభివృద్ధి 11 ఎకరాల భూమి విరాళంగా ఇచ్చిన మహేష్ కుమార్ గౌడ్

## తన స్వగ్రామం రహత్ నగర్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం.





**రహత్ నగర్ వెలుతురు నవంబర్ 23:** ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు పది ఎకరాలు, సబ్ స్టేషన్ కు ఎకరా తన స్వంత భూమిని విరాళంగా ఇచ్చిన పీసీసీ చీఫ్.. టెంపుల్ కారిడార్ ను తన గ్రామం మీదుగా మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు మహేష్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు.. నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం స్వగ్రామమైన రహత్నగర్ లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం భారీ గజమాలతో గ్రామ ప్రజలు టీపీసీసీ చీఫ్ను సత్కరించారు. గ్రామంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ?50 లక్షలతో నిర్మిస్తున్న దుర్గాదేవి నూతన ఆలయ భూమి పూజలో పాల్గొన్న టీపీసీసీ చీఫ్. గతంలో తన తండ్రి బొమ్మ గంగాధర్ గౌడ్ గ్రామంలో దుర్గాదేవి ఆలయాన్ని నిర్మించిన విషయాన్ని స్మరించుకున్న మహేష్ కుమార్ గౌడ్ అనంతరం ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, అన్వేష్ రెడ్డి,బాల్కొండ ఇంచార్జ్ సునీల్ రెడ్డి, మాజీ డిసిసీ నాయకులు తదితరులతో కలిసి పాల్గొన్నారు. తన గ్రామం మీదుగా కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ, ధర్మపురి దేవాలయాలను కలుపుతూ టెంపుల్ కారిడార్ రోడ్డు నిర్మాణానికి 380 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపిన టీపీసీసీ చీఫ్

టీపీసీసీ చీఫ్ పాయింట్స్

"బాల్యం తీపి గుర్తులను ఎప్పటికీ మరిచిపోలేను."

"తల్లిదండ్రులు చేసిన సేవల వల్లే నేను ఈ స్థాయికి వచ్చాను."

"పీసీసీ అధ్యక్షుడిని అవుతానని ఊహించలేదు."

"గ్రామంతో నా అనుబంధం చివరి శ్వాస వరకు కొనసాగుతుంది."

"గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను."

"గ్రామం మీదుగా వెళ్లే టెంపుల్ కారిడార్ రోడ్డు కోసం సీఎం, సంబంధిత మంత్రితో మాట్లాడి ?380 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించడం జరిగింది."

"ఈ రహత్నగర్ టెంపుల్ కారిడార్ రోడ్తో కరీంనగర్%–%నిజామాబాద్ మధ్య సెంటర్ పాయింట్ అవుతుంది."

"గ్రామానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉన్నత విద్య సౌకర్యాలు లభిస్తాయి."

"గ్రామ అభివృద్ధి చేయడం నా బాధ్యతగా భావిస్తున్నా."

మహేష్ కుమార్ గౌడ్







